19వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 15 జూన్ 2025
పేజీలు : 8

### తండ్రి సంతానానికి
# మార్గదర్శకుడుగా ఉండాలి

**అంతర్జాతీయ పితృ దినోత్సవం సందర్భంగా**




ప్రతి సంవత్సరం జూన్ నెలలోని మూడవ ఆదివారం నాడు అంతర్జాతీయ పితృ దినోత్సవాన్ని జరుపు కుంటారు. ప్రపంచ వ్యాప్తంగా 52 దేశాలు తండ్రుల గౌరవార్థం ఈ దినోత్సవాన్ని పాటిస్తు న్నాయి. అమెరికాకు చెందిన "సోనోరా స్మార్ట్ డాడ్" అనే మహిళ ఆలోచనకు సాకారంగా 1910లో మొదటిసారి "ఫాదర్స్ డే" ను గుర్తించి జరుపు కున్నారు. ఆ తరువాత అలా అలా ఈ నాన్నల "వందన దినోత్సవము"నకు ఆదరణ పెరుగుతూ వచ్చింది. ప్రపంచ దేశాలు 1972 నుంచి ప్రతి సంవత్సరం జూన్ లో వచ్చే మూడో ఆదివారాన్ని పితృ వందన దినోత్సవముగా ప్రకటించుకొని జరుపు కుంటున్నాయి. పితృదినోత్సవ సందర్భంగా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న బాధ్యతాయుతులైన తండ్రులందరికి శుభాకాంక్షలు తెలుపు కోవడం ఒక సాంప్రదాయంగా మారింది. ఎండకు నీడలా.. వానకు గొడుగులా.. ఆకలికి అన్నంలా.. దాహానికి చెలిమలా.. చేనుకు కంచెలా.. ఇలా ఎన్ని విధాలుగా పోల్చినా నాన్న విలువ పెరుగుతుందే తప్ప కొలతలకు అందేది కాదు. అయితే ఇక్కడ ఉదహరించిన బాధ్యతాయుతులైన మంచి తండ్రులు. అంటే ఎవరు? వారెలా ఉంటారు? లేదా ఏమి చేస్తే మంచి తండ్రులవుతారో తెలుసుకోడానికి ఇదొక మంచి సందర్భం. అలా తెలుసుకునే ముందు అసలు బిడ్డ యొక్క పరిణామ క్రమపు ఆంత్రోపాలజీ ని గమనించడం విధాయకం. భూమి మీద పుట్టే ప్రాణి కోటిలో ఒక్క మానవ జాతిలోనే పుట్టిన బిడ్డకు కొన్ని సంవత్సరాల దాకా సంరక్షణ అవసరమవుతుంది. బిడ్డ పుట్టిన క్షణం నుంచి తొమ్మిది నెలల వయసు వచ్చేవరకు తల్లి ఒడిలోనే ఉండడం లేదా తల్లిని మాత్రమే గుర్తు పట్టడం జరుగుతుంది. ఆ సమయంలోనే బిడ్డను ఆడించడానికి, లాలించడానికి తల్లి వాడే పదాలు మాతృభాషగా పరిణామం చెందాయని పాలజిస్టులు చెపుతారు. అలా (భాషను) పదాలను ఉపయోగిస్తూ ఆదిమానవులు గుహలలో నివసించే కాలంలో, బిడ్డను తండ్రికి లేదా తండ్రిని బిడ్డకు పరిచయం చేసేది తల్లి. బిడ్డకు పరిసరాలను గుర్తించే వయసు వచ్చిన నాటినుండి, స్వతంత్రంగా జీవించే వయసు (ఆహారాన్ని సంపాదించుకునే వయసు) వచ్చేదాకా, ఆ తండ్రి బిడ్డకు సంరక్షకుడిగా, ఆహార సంపాదనకు అవసరమైన వేట నేర్పే గురువుగా ఉండేవాడు. మనిషి ఆటవిక దశనుంచి బుద్ధి జీవుడిగా మారిన క్రమంలో, బిడ్డ జీవితంలో ఒక్క తండ్రే కాక మరికొంత మంది ఆవశ్యకత ఏర్పడింది. చాణుక్యుడు ఉటంకించిన దానిని బట్టి ఎవరెవరిని తండ్రిగా గౌరవించాలో ఈ క్రింది విధంగా చెప్పబడింది.

"అన్న భయత, యస్య కన్యా వివాహిత జనిత చౌపనేత చ, పంచైతే పితరః స్మృతః"



1. అన్నదాత : ఆకలేసినపుడు అన్నం పెట్టి ప్రాణం నిలబెట్టిన వారు తండ్రిగా గౌరవింపదగిన వారు.
2. భయత్రాత : జీవితపు ప్రయాణంలో ఎదురయ్యే ధన, మాన, ప్రాణ హాని సమయంలో కాపాడినవారు తండ్రిగా గౌరవింప దగినవారు.
3. కన్యాదాత : ఒక వ్యక్తి (మగవాడు) తండ్రిగా మారగలిగే భాగ్యాన్ని కలిగించగలిగే కన్యను భార్యగా ఇచ్చిన వ్యక్తీ (మామగారు) తండ్రిగా గౌరవింప దగినవారు.
4. జనిత : జన్మనిచ్చిన/ ఉద్యోగమిచ్చిన/బ్రతుకు తెరువు నేర్పిన వారు తండ్రిగా గౌరవింప దగినవారు.
5. ఉపనేత : మంత్రోపదేశము చేసిన వారు/విద్యా బుద్ధులు నేర్పినవారు తండ్రిగా గౌరవింప -2లో

### ధర్మపురిని
# ఆదర్శంగా తీర్చిదిద్దుతా



- **పెండింగ్ పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలి**
- **నిధులు మంజూరు చేయించే బాధ్యత నాది**
- **సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 14: ధర్మపురి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులు అన్నింటిని అధికారులు సత్వరమే పూర్తి చేయించాలని ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశించారు. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అటు రైతులకు ఇటు ప్రజలకు తాగు సాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. శనివారం ధర్మపురిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి గార్డెన్ లో ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి అభివృద్ధి పనులపై జగిత్యాల జిల్లా ఉన్నతాధికారులతో మంత్రి లక్ష్మణ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బీఎస్ లతా వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సాగునీరు, తాగునీరు, విద్యా, వైద్యం పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, సివిల్ సప్లైస్, వ్యవసాయం, సంక్షేమ హాస్టళ్ల పనితీరు, విద్యుత్ తో పాటు వివిధ శాఖలకు సంబంధించి అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తాను ప్రత్యేక దృష్టి సారిస్తానని -2లో



### విద్యార్థులు కనీస
# విద్యా ప్రమాణాలపై ప్రత్యేక శ్రద్ధ

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **విద్యా సంవత్సరం యాక్షన్ ప్లాన్ పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి ,) జూన్ 13 :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాలు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా సంవత్సరం యాక్షన్ ప్లాన్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. 2025-26 విద్యా సంవత్సరంలో తొలిమెట్టు, ఉన్నతి వంటి వివిధ కార్యక్రమాల అమలు, పిల్లల అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, పాఠశాలల తనిఖీ షెడ్యూల్, తదితర వివిధ అంశాలను జిల్లా విద్యాశాఖ వారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రాథమికంగా పిల్లలకు తెలుగు, ఆంగ్లం చదవడం రాయడం, కనీస గణిత సామర్థ్యాలు ఉండేలా శిక్షణ అందించాలని అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి యొక్క అభ్యాసన సామర్థ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, అధికారులు పాల్గొన్నారు.

## 359 కేసులు పరిష్కారం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 14 :** మంథని కోర్టులో జాతీయ లోక్ అధాలత్ సందర్భంగా 359 వవిద కేసులను రాజీ మార్గం ద్వార పరిష్కార రించారు,ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జీ శ్రీ మతి వి.భవాని,ద్వితీయ శ్రేణి న్యాయ మూర్తి శ్రీమతి అనురాధ, బార్ అసోషియేషన్ అధ్యక్షులు కెవిఎల్ఎన్ హరి బాబు,ఉపాధ్యక్షులు కె.రఘోత్తం రెడ్డి,ఎజిపి బి.అంజనేయులు, సి.ఐ.రాజుమంథని, గోదావరిఖని 2వ టౌన్ పరిదిలోని ఎస్.ఐ.లు,న్యాయ వాదులు యు.సుబాష్, డి.విజయ్ కుమార్,కటుకం శ్రీనివాస్,శశిభూషణ్ కాచె,మంథని శ్రీనివాస్, షభానా,బాగ్య లక్ష్మి,నూనేటి అంజి యాదవ్,బి.ఎస్.ఎన్.ఎల్ అదికారులు పాల్గొన్నారు.

## స్థానికంపై గ్రామాల్లో చర్చ.

### ఎదురుచూస్తున్న ఆశావహులు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 14 :** ఏడాది గడిచిన స్థానిక సంస్థల ఊసే లేని ప్రభుత్వం గ్రామాల్లో ఆశాభాహులను ఊరిస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికలు ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్నారు. అలాగే గ్రామాలకు ప్రథమ వ్యక్తి లేకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతోంది. ఏదైనా సమస్య చెప్పుకుందాం అంటే ఇదే నాధుడే గ్రామాల్లో కరువయ్యాడు. ప్రభుత్వం ఎన్నో మార్లు ఎన్నికలకు కసరత్తులు చేసిన అది కార్యరూపం దాల్చాక వాయిదా పడుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల కోసం అటు కాంగ్రెస్ ప్రతిపక్ష బి ఆర్ ఎస్ మరియు బీజేపీ పార్టీలు ఎదురుచూస్తున్నాయి. కనీసం స్థానిక సంస్థల్లో అయినా తమ సత్తా చాటాలని టిఆర్ఎస్ ఉబలాటపడుతుండగా బిజెపి పార్టీ తమ ఉనికిని చాటుకోవాలని ఎదురుచూస్తోంది. ప్రభుత్వం తమదే ఉందని ఎలాగైనా స్థానిక సంస్థలు గ్రామపంచాయతీలు పూర్తిస్థాయిలో వర్షం చేసుకుంటామని కాంగ్రెస్ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. కాగా గ్రామీణ ప్రాంతాల్లో నలుగురు కూడిన చోట స్థానిక సంస్థల ఎన్నికల చర్చే జరుగుతోంది. ఇప్పటికే గ్రామాల్లో బరిలో నిలిచే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి అభ్యర్థులు ఓటర్లను ఆకర్షించేందుకు , ఎత్తులు వేస్తున్నారు . అలాగే మరికొందరైతే ఏకంగా విందులు ఇవ్వడం ప్రారంభించారు . కొందరైతే ఏకంగా మృతుల కుటుంబాలను పరామర్శించి వారికి చేయూతనిస్తున్నారు. అలాగే యువతను ఆకర్షించేందుకు వారికి క్రికెట్ కిట్లు మరియు ఆటల పోటీలను నిర్వహించి వారికి పారితోషికాలు అందజేయడం జరుగుతుంది. వివిధ పార్టీల వారు జెండా మోసిన వారు తమకు అవకాశం ఇస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని ఉబరాటపడుతున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన తూతూ మంత్రంగా కొనసాగుతోంది అటు బడ్జెట్ లేక ఇటు అభివృద్ధి లేక గ్రామాల్లో పనులు కొంటుపడుతున్నాయి. కనీసం సర్పంచ్ ఎన్నికలు జరిగినా గ్రామాల్లో ఎంతో అంతో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు కోరుకుంటున్నారు. స్థానికంపై యువ నాయకులు బరిలో నిలిచేందుకు కసరత్తులను ప్రారంభించారు. ఇప్పటికే అధికార యంత్రాంగం స్థానిక సంస్థల కొరకు ఓటర్ జాబితా తో పాటు బ్యాలెట్ బాక్స్ లను సిద్ధంగా ఉంచింది. ఏది ఏమైనా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తుందో వేచి చూడాల్సిందే.

# ధర్మపురిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

**మొదటి పేజీ తరువాయి...**తెలిపారు. పెండింగ్ పనులు అన్నీ సత్వరమే పూర్తి చేయాలని, ఎక్కడా ఇబ్బందులున్న తన దృష్టికి తీసుకురావాలని, పనులు పూర్తి చేయించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించే బాధ్యత తనదని స్పష్టం చేశారు. ధర్మపురి నియోజకవర్గంలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యతతో సాగునీటిపారుదల అధికారులు పూర్తి చేయించాలని ఆదేశించారు. అదేవిధంగా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ధర్మపురి నియోజకవర్గంలో 95 శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తారని, అటు సాగునీరు ఇటు తాగునీటికి ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమీక్షలో అధికారులు తెలిపిన సమస్యలు తొందరగా పరిష్కారం మార్గాలు అన్వేషించి పరిష్కరించుకోవాలని సూచించారు. మళ్లీ వచ్చే సమావేశం వరకు వాటి పెండింగ్లో పెట్టవద్దని మంత్రి పేర్కొన్నారు. రోళ్ళ వాగు ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన అటవీ శాఖ అనుమతులు వచ్చేలా అధికారులు కృషి చేయాలని, ఇందుకు తాను ప్రత్యేకంగా ఢిల్లీ వెళ్లి అధికారులతో మాట్లాడతానని తెలిపారు. అదేవిధంగా ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పనులకు టాప్ ప్రయారిటీ ఇవ్వాలని సూచించారు. రాబోయే రోజుల్లో గ్రామాల్లో ఏ ఒక్క సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లకు బియ్యం పంపిణీ చేసే విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎప్పటికప్పుడు బియ్యం నాణ్యతను పరిశీలించాలని పేర్కొన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని, టాయిలెట్స్, మరుగుదొడ్లు లేని చోట త్వరగా నిర్మించాలని ఆదేశించారు. వానకాలం వ్యవసాయ సీజన్లో రైతులకు విత్తనాలు ఎరువులు యూరియా అందుబాటులో ఉంచాలని రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని తెలిపారు. విద్యుత్ పరంగా కూడా గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రాబోయే వర్షాకాలంలో గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడకుండా తాత్కాలికంగా రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. సంక్షేమ హాస్టల్లో నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయాలని, అదేవిధంగా ప్రజలకు సైతం నాణ్యమైనవి అందించాలని అధికారులకు సూచనలు చేశారు. అభివృద్ధి పనులు..సమస్యల పరిష్కారంలో అధికారులు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి, జిల్లా కలెక్టర్ దృష్టికి అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనుల విషయంలో అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను స్పీడుగా కంప్లీట్ చేయాలని సూచించారు. అధికారులు పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని, అభివృద్ధి పనుల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించిన ప్రతి విషయంలో యాక్టివ్ గా ముందుకు సాగాలని సూచించారు. ఎప్పటికప్పుడు అధికారులు సమస్యలను అధిగమించుకుంటూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకు ముందు మంత్రి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి ధర్మపురిలో పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సమావేశంలో ఆర్డిఓ మధుసూదన్, ఇరిగేషన్ సీఈ సుధాకర్ రెడ్డి,జిల్లా ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### తండ్రి సంతానానికి

# మార్గదర్శకుడుగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి....**దగినవారు. పై వాటిలో ఒక్క కన్యాదానము తప్ప మిగిలిన అన్ని భాధ్యతలను ఒకే వ్యక్తి ఏకకాలంలో నిర్వర్తించ గలిగితే వారే ఉత్తమ తండ్రులు. పిల్లలు శైశవ దశ నుంచి కౌమారము దాకా వినడం చదవడం ద్వారా కాక, అనుకరణ ద్వారా ఎక్కువ విషయాలు గ్రహిస్తారు అని, కౌమారము నుంచి యుక్త వయసు దాకా తాము ఇష్టపడే వారిని అనుసరిస్తారని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అందరూ మానసిక శాస్త్రవేత్తలు అంగీకరించే విషయం. ఒకతరం నుంచి మరోతరం తాను పుట్టి పెరుగుతున్న కుటుంబం నుంచి అనుకరించేదే "జీన్స్" అని అనుకోవచ్చు. కుటుంబ పెద్దగా ఒక తండ్రి భాధ్యతాయుతమైన నడవడిక తరువాతి తరానికి అలవాటు అవుతుంది అన్నది విశదమవుతోంది. కాలక్రమేణా మనిషి బుద్ధి జీవుడు అవుతున్నకొద్దీ బిడ్డకు జీవన విధానాన్ని నేర్పడంలోను, జ్ఞాన సముపార్జనలోను, బాధ్యతాయుతులైన పౌరులుగా మెలగడం లోనూ ఆ తండ్రి బిడ్డకు మార్గదర్శిగా ఉండడం మొదలయింది. తప్పటడుగులు వేస్తూ నడక నేర్చుకునే దశలో ఉన్న బిడ్డకు "సంరక్షకుడి"గా, విద్యార్జన అన్నది కష్టంగా కాక ఇష్టంగా మార్చే క్రమంలో "గురువు"గా, తప్పు చేసినపుడు దండించే దశలో భావోద్వేగాలను అదుపులో ఉంచుకుంటూ మంచిని ప్రభోదించి తప్పు చెయ్యడం వల్ల వచ్చే చెడు పరిణామాలను మాత్రమే తెలియజేసి సన్మార్గంలో నడిపించే దశలో "ప్రవచనకర్త"గా, యుక్తవయసులో జీవనోపాధికి అవసరమయ్యే విజ్ఞానాన్ని విపులీకరించే దశలో సమకాలీన "మిత్రుడి"గా, నడి వయసులో వచ్చే ఇబ్బందులను చాకచక్యంగా ఎదుర్కోవడంలో సలహానివ్వగలిగే "చతురుని"గా ఉంటూ ఒక మనిషి జీవన క్రమంలో తండ్రి పాత్ర అత్యంత కీలకం. అనగా తండ్రి తన సమయాన్ని పిల్లలకోసం వెచ్చించడం అన్నది ఖచ్చితంగా అవసరం. అందుకే ప్రపంచంలో ఏ గొప్ప వ్యక్తి చరిత్ర చూసినా, ఆ వ్యక్తి యొక్క తండ్రి తన సమయాన్ని పిల్లలతో గడుపుతూ వారిని, విజయం వైపు నడిపించడం చూస్తాం. అందువల్లనే అపర కుబేరులైనా, వారి వారసుల తండ్రులు ధనార్జనలో పడి, పిల్లలకోసం సమయాన్ని కేటాయించలేని తండ్రుల సంతానం, అందువల్లే కొంత శృతి తప్పిపోవడాన్ని ఈ మధ్య గమనిస్తున్నాం. బిడ్డలచే కీర్తించబడాలంటే ఆ తండ్రికి సహనము, సమయస్ఫూర్తి, సంయమనము మెండుగా ఉండాలి. అంతే కాక బిడ్డల కోసం ఖచ్చితంగా సమయాన్ని కేటాయించగలగాలి. తన ఇంటిలో బిడ్డల ఎదుగుదలకు అవసరమైన ఆహ్లాదకరమైన వాతావ రణాన్ని ఏర్పరచగలగాలి. తాను సమకు ర్చలేని వాటిని గురించి ఏంతో సంయ మనంతో బిడ్డలకు విశదికరించ గల గాలి. ఇవన్నీ అనుకున్నంత సులభంగా అలవడవు. కాబట్టే ప్రపంచంలో కొంతమందే మంచి తండ్రులు కాగలుగుతారు. మిగిలినవారు తండ్రులుగా మాత్రమే మిగిలిపోతారు.

## టీయూడబ్ల్యూజే(ఐజేయూ) యూనియన్ జిల్లా కమిటీ ఏకగ్రీవం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి జిల్లా )జూన్ 14.** టీయూడబ్ల్యూజే(ఐజేయు) యూనియన్ పెద్దపెల్లి జిల్లా కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా యూనియన్ ఎన్నికలలో గోదావరిఖని మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాల్లోజుల వంశీ జిల్లా అధ్యక్షుడిగా అశోక్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ నుండి జిల్లా సంయుక్త కార్యదర్శిగా జబ్బర్ ఖాన్, ఈసీ మెంబర్లుగా గాదే బాలు, మల్యాల రమేష్ గౌడ్, రామగిరి (సెంటినరీ కాలనీ) ప్రెస్ క్లబ్ నుండి జిల్లా ఉపాధ్యక్షుడిగా పొన్నం శ్రీనివాస్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా జ్యోతుల ప్రవీణ్, ఈసీ మెంబర్ గా చింతం కిరణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పివి రావు, బండ సాయి శంకర్,బుర్ర తిరుపతి గౌడ్, చిందం రమేష్, కాపర్తి వెంకటేష్, చిలుక సురేష్, పోలు మధుకర్, సూత్రం శ్రీధర్, పొన్నం నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఎన్నికల ప్రక్రియ లు సభ్యుడు నగునూరి శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఎన్నికల అధికారులుగా ఎలగందుల రవీందర్ గాండ్ల శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్ర సంపత్ గౌడ్, అంకరి కుమార్, కొమురోజు చంద్రమోహన్, టి కే శ్రీనివాస్, సురభి శ్రీధర్, గడ్డం అంజు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఇబ్రహీంపట్నం మండలశాఖ కార్యవర్గం ఏర్పాటు

**-ఇబ్రహింపట్నం బిజెపి మండల అధ్యక్షుడు బాయి లింగారెడ్డి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (14) :** బిజెపి ఇబ్రహీంపట్నం మండల శాఖ కార్యవర్గం ఎర్పాటు చేసినట్లు ఇబ్రహింపట్నం మండల బిజెపి అధ్యక్షుడు బాయి లింగారెడ్డి అన్నారు. శనివారం మండల అధ్యక్షుడు లింగారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు ఆదేశాల మేరకు మండల కార్యవర్గాన్ని నియమించడం జరిగిందని పార్టీ కోసం పనిచేసే వారికి పదవులు ఇస్తున్నట్లు పెర్కోన్నారు. మండల ఉపాధ్యక్షులుగా ఇల్లెందుల తిరుమల చారి, కౌడ రమేష్, కంఠం దేవన్న,గుండేటి సతీష్ లతో పాటు మండల ప్రధాన కార్యదర్శులు గా సుంచు రణధీర్, పంతంగి వెంకటేష్ యాదవ్ లు మండల కార్యదర్శులు గా ఎల్ల శ్రీనివాస్, కోటగిరి వెంకటస్వామి, భాశెట్టి గణేష్,గుండాల శ్రీహరి గా మండల కోశాధికారి గా లవంగ రాజశేఖర్ పార్టీ కార్యవర్గ సభ్యులు గా కట్కం రాజేష్, మహాజన్ శ్రీకాంత్, తొగరి రాజశేఖర్, ఎడిపెల్లి రాజరెడ్డి, గుజ్జే గంగాధర్, గడ్డం రమేష్ రెడ్డి, క్యాతమ్ రాజారెడ్డి, రాజేశుని భూమరెడ్డి, గుడురు గణేష్, వేముల లింగారెడ్డి, నేరెళ్ళ సత్య గౌడ్, సంగేపు ముఖేష్, తోట వనిత, భూక్యా దేవీలాల్, తీగల శ్రీధర్ రెడ్డి లను నియమించి ప్రకటించారు.

# విత్తనాలు,ఎరువుల కొనుగోలులో రైతులు అప్రమత్తంగా ఉండాలి

**-మార్కెట్లో నకిలీల బెడద**
**-ఎరువులు,విత్తనాలపై రైతులకు అవగాహన**





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (14) :** రైతులు వానాకాలం పంటల సాగుకు సన్నద్ధమవుతున్నారు. దుక్కులు దున్ని పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేస్తున్నారు. అయితే మార్కెట్లో నకిలిలబెడద ఎక్కువగా ఉన్నందున రైతులు అప్రమత్తంగా లేకుంటే మోసపోయే ప్రమాదం ఉంటుంది.అధిక లాభాల కోసం విత్తనాలు, ఎరువులదుకాణాల యజమానులు నకిలీవి అంటగట్టే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో విత్తనాలు, ఎరువులపై అవగాహన పెంచుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు గ్రామల వారిగా రైతులకు సూచనలు చేస్తున్నారు. జగిత్యాల జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నత అదికారుల అదేశల మేరకు గ్రామల వారిగా రైతులకు అవగాహన కార్యక్రమాలను ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ శాఖ అదికారులు మండలం లోని అయా గ్రామలలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నరు.

**విత్తన కొనుగోళ్లలో పాటించాల్సిన జాగ్రత్తలు..**

వ్యవసాయశాఖ లైసెన్స్ పొందిన డీలర్ల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలి.విక్రయదారు ఇచ్చే కరపత్రాలు తీసుకుని,వాటిలో పేర్కొన్న అంశాలు చదవాలి.బిల్లుతప్పనిసరిగా తీసు కోవాలి.బిల్లుపై విక్రయదారు పేరు, కేంద్ర, రాష్ట్ర అమ్మకపు పన్ను నంబర్, రైతు పేరు, గ్రామంపేరు, విక్రయదారు సంతకం, తేదీలు, రకంపేరు, బ్యాచ్ నంబర్, గడువు తేదీలు, నికరతూకం, కంపెనీ పేరు ఉన్నాయో లేదో సరి చూసుకోవాలి.ఆరువు పద్ధతిలో కొనుగోలు చేసినా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలి.లుజుగా ఉన్న సంచులు, పగిలిన ప్యాకెట్లు,తెరిచిన డబ్బాల నుంచి విత్తనాలు కొనవద్దు,కొనుగోలు చేసే విత్తన ప్యాకెట్, సీసా, సంచి,డబ్బాలపై సీలు ఉందో లేదో నిర్ధారించుకోవాలి. కొనుగోలు చేసిన సరుకును డీలర్ వద్దే తూకం వేయించాలి.విత్తనాలు కొనుగో లు చేసిన బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు దాచి పెట్టుకోవాలి. విత్తనాలు కొనుగోలు చేసి ఇంటికి తెచ్చినతర్వాత మొలక శాతాన్ని చూసు కోవాలి.మొలక శాతం సంతృప్తికరంగా ఉంటేనే విత్తనాలుగా వాడుకోవాలి. మొలకెత్తే దశ, పూత దశలో పంటలో లోపంకనిపిస్తే వెంటనే వ్యవసాయశాఖ అధికారినిసంప్రదించాలి.

**ఎరువులు కొనేముందు..**

డీలర్ల నుంచే ఎరువులు కొనుగోలు చేయాలి..మిషన్ కుట్టుతో ఉన్న ఎరువుల సంచులనే కొనాలి. ఒకవేళ చేతికుట్టు ఉంటే సీసం సీల్ ఉందో లేదో చూసుకోవాలి.ప్రామాణిక పోషకాల వివరాలు, ఉత్పత్తిచేసిన సంస్థ, ఉత్పత్తిదారుడి పేరు ఉంటేనేకొనాలి. చిల్లులు పడి, చిరిగిన ఎరువుల బస్తాల ను కొనవద్దు.అన్యపదార్థాలు కలిస్తే ఆఎరువు కల్తీదిగా గుర్తించాలి. కొను గోలు సమయంలో డీలర్ రికార్డులో రైతువిధిగా సంతకం చేయాలి. ఎరువులనాణ్యతపై అనుమానం ఉంటే వెంటనే వ్యవసాయశాఖ అధికారి సహకారంతో ఎరువులను పరీక్షలకు పంపించాలి.

**పురుగుల మందుల విషయంలో..**

వ్యవసాయ, ఉద్యానశాఖ అధి కారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకే పురుగుల మందులు కొనాలి,పురుగు మందు డబ్బాలపై డైమండ్ ఆకారంలో పురుగుమందు స్థాయిని తెలిపే రంగులు ఉంటాయి. అత్యంత విషపూరితమైతే ఎరుపురంగు, విషపూరితమైతే నీలం రంగు. స్వల్పవిషపూరితమైతే ఆకుపచ్చ రంగు గుర్తులుంటాయి,పురుగు మందులు రెండుమూడు రకాలుకలిపి వాడరాదు.వాడిన డబ్బాలు, సీసాలను ధ్వంసం చేసి గోతిలో పూడ్చిపెట్టాలి. పురుగు మందుల వాడకానికి వినియో గించినపాత్రలను ఇతర అవసరాలకు ఉపయోగించొద్దు.

**రైతులు సూచనలు పాటించాలి**
**అకు రాజ్ కుమార్**
**వ్యవసాయఅధికారి ఇబ్రహింపట్నం**

వానాకాలం పంటలసాగుకు వినియోగించే విత్తనాలు, ఎరువులపై రైతులు అవగాహన కలిగి ఉండాలి. విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు కొనుగోళ్లలో తగిన జాగ్రత్తలు తీసు కోవాలి. వ్యవసాయశాఖ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి.



# మాజీ మంత్రి కొప్పులకు స్వదేశ ఆగమన స్వాగతం

చురకలు,విలేఖరి,వెల్గటూర్, జూన్ 14 : మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇటీవల అమెరికాలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో పాల్గొనుటకు వెళ్లి శనివారం తిరిగి స్వదేశానికి చేరుకోవడం తో హైదరాబాద్, శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చల్లూరి రాంచంద్రం గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.కొప్పులకు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. వీరితోపాటు ధర్మపురి నియోజకవర్గ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడి పుట్టినరోజు వేడుకలు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి 14 జూన్ :** మెట్ పల్లి పట్టణంలోని నాయి బ్రాహ్మణ సంఘం భవనంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ముత్యాల రమేష్ జన్మదిన వేడుకలు నిన్న రాత్రి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి వేడుకలు మాజీ అధ్యక్షులు ప్రస్తుత క్యాషియర్ గా బాధ్యతలు చేపట్టిన చిట్యాల సత్యం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిట్యాల సత్యం మాట్లాడుతూ ముత్యాల రమేష్ అధ్యక్షులు మా సంఘానికి గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో సేవ చేస్తూ రాష్ట్ర కార్యదర్శిగా జాతీయ కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు చేపట్టారని సంఘాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ సంఘం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో చిట్యాల సత్యనారాయణతో పాటు నడికుడ పెద్ద సాయన్న , కొదురుపాక ముత్తయ్య , పగడాల మహేష్ ,చిట్యాల మహేష్ , వెల్లుల సతీష్ , చిట్యాల ప్రణయ్, చిట్యాల ప్రణయ్, చిట్యాల అనిల్, రాచకొండ రాము, లక్ష్మణ్, రాసమల్ల శ్రీహరి, పగడాల నవీన్, పగడాల ప్రవీణ్, తంగళ్ళపల్లి సదానందం సురేష్ , రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్లూరికి శుభాకాంక్షలు తెలిపిన కొమ్మిరెడ్డి



**చురకలు ప్రతినిధి,మెట్పల్లి , జూన్ 14 :** జగిత్యాల జిల్లా ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు నూతన మంత్రివర్గంలో తెలంగాణ ప్రభుత్వంచోటు కల్పించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని కోరుట్ల నియోజకవర్గ పరిధిలో గల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమి రెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలో ఎస్సీ ఎస్టీ మైనారిటీ ట్రాంజెం డర్ ట్రైబల్ మైనారిటీ వెల్ఫేర్ సీనియర్ సిటిజన్స్ శాఖమంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కలిసి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి మితా యిల పంపిణీ కార్యక్రమం చేపట్టి శుభాకాంక్షలు తెలియ జేసినారు,ఇట్టి కార్యక్రమం లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బండ లింగాపూర్ మాజీ ఉపసర్పంచ్ గంగో ని బాలయ్య, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ నేత ఖమ్మం నాగరాజు సోమిడి శివ వెంకట్రావు పేట మున్నూరు కాపు సంఘ ప్రతినిధి వేషాల శేఖర్ రెడ్డి బండలింగాపూర్ సింగిల్ విండో సొసైటీ డైరెక్టర్ నోముల కృష్ణమూర్తి రిషిత ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కుడి కారపు ఈశ్వర్ రెడ్డి. ఈసుఫ్ నగర్ కాంగ్రెస్ నేత పులి భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పట్టణ యువ నాయకుడు వెంకి మరియు వందమంది కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు శుభాకాంక్షలు తెలిపినారు.

## బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ పరామర్శ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 14 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన నాగుల తిరుపతి గౌడ్ అనే ఆటో కార్మికుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకొని శనివారం ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ నేవూరి మమత వెంకట్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి అతనితల్లి వజ్రమ్మను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ : జువ్వాడి నర్సింగరావు

**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, జూన్ 14 :** మెట్‌పల్లి పట్టణ 21.22.23 వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ప్రోసిడింగ్ పత్రాలను అందజేయడం జరిగింది అందుకు సంబంధించిన ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి టెంకాయ కొట్టి ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రోసీడింగ్ పత్రాలను ఇటీవల



అందజేయడం జరిగిందని ఇందులో భాగంగా శనివారం లబ్ధిదారులు ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టగా ఇట్టి కార్యక్రమం లో పాల్గొని టెంకాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు ఇందిరమ్మ ఇండ్ల ప్రోసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని కోరారు ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని బ్యాంకు ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరు త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటు పడే ప్రభుత్వం అన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రోసీడింగ్ పత్రాలు అందజేయడమే కాకుండా అర్హులైన లబ్ధిదారులు అందరికీ కూడా రేషన్ కార్డులు మంజూరు చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులందరికీ సన్న బియ్యాన్ని పంపిణీ చేపట్టిందన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి కోరారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి ఎర్రోళ్ల హనుమాన్లు యామ రాజయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా

## -పెగడపల్లి ఎస్ఐ కిరణ్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 14 :**

శాంతి భద్రతల పరిరక్షణ కు పాటుపడుతానని జగిత్యాల జిల్లా పెగడపల్లి ఎస్ఐ కిరణ్ అన్నారు. జగిత్యాల టౌన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఏలూరి కిరణ్ పెగడపల్లికి బదిలీపై వచ్చి శనివారం బాధ్యతలు



చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఐ కిరణ్ మాట్లాడుతూ అసాంఘిక కార్యక్ర మాలను అరికట్టడంలోముందుం టానని,దీనికి మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు,రాజకీయ నాయకులు సహ కారం అందించాలన్నారు.మైనర్లు బైక్స్ నడుపద్దని,మద్యంతాగి,త్రిపుల్ రైడింగ్‌తో వాహనాలు నడుపవద్దన్నారు. శాంతికి భంగం కలిగిస్తే చర్యలు తీసు కుంటా మని ఎస్ఐ కిరణ్ హెచ్చరించారు. యువత మత్తు పద్దార్థాలకు బానిసై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు.

# ప్రపంచ రక్తదాతల దినోత్సవం

**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 14 :** రక్త దానం మహాదానం అని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు.శనివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవంను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలో రక్తదానం చేస్తున్న 12 మందిని హరి ఆశోక్ కుమార్ సన్మానించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ రక్త వర్గాలను కనుక్కున్న



శాస్త్రవేత్త లాండ్ స్టీనర్ జయంతిని పురస్కరించుకుని ఏటా జూన్ 14 న ప్రపంచ రక్తదాతల దినోత్సవంగా నిర్వహిస్తారన్నారు. ప్రాణాపాయం లో ఉన్న తెలియని వ్యక్తుల కోసం తమ రక్తాన్ని దానం చేసే వారిని గౌరవించి వారికి కృతజ్ఞతలు తెలుపడమే ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యమన్నారు.భారత ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం మన దేశంలో 47,81 లక్షల నమోదిత రక్త దాతలున్నారన్నారు.ఆరోగ్యవంతమైన వారు ప్రతి 3 నెలల కు ఒక సారి రక్త దానం చేయొచ్చని ,ఇది ప్రాణాలను కాపాడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వేల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి,ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కే.సత్యనారాయణ,దదిండిగాల విఠల్,, సింగం గంగాధర్, నారాయణ,దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ వృత్తికే కాని వ్యక్తిత్వానికి కాదు

## -అడిషనల్ ఎస్పీ భీమ్ రావు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 14 :** ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదని, రిటైర్మెంట్ పదవికే కానీ వ్యక్తిత్వానికి కాదని అడిషనల్ ఎస్పీ భీమ్ రావు అన్నారు. పోలీస్ శాఖలో హెూంగార్డ్ గా 33 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రామస్వామిని శనివారం జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో



అడిషనల్ ఎస్పీ భీమ్ రావు పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ భీమ్ రావు మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందాలని అప్పుడే గుర్తింపు లభిస్తుందన్నారు. సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసినప్పటికీ మీ సేవలను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ సైదులు , ఆర్ఎస్ఐ సుమన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదాతలకు సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 14 :** మెట్ పల్లి , లిమ్రా గార్డెన్ లో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఉత్తమ



రక్తదాతల అనుసంధాన కర్తలను ఘనంగా సన్మానించారు.ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరోజు 38000 మందికి రక్తం అవసరం అవుతుంది. ఆ రక్తాన్ని ఎటువంటి కృతిమ పరికరాలతో తయారు చేసేది కాదు, ఒక మనిషి నుండి మరొకరికి స్వయంగా రక్తాన్ని తీసి పేషెంట్‌కు ఎక్కించడం జరుగుతుంది. అలాంటి రక్తాన్ని అవసరం అయినప్పుడు రక్తదాతలను పంపించే రక్తదాతల అనుసంధాన కర్తలను అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పుల్ల శ్రీనివాస్, ఐఎంఏ మెట్పల్లి పట్టణ అధ్యక్షులు డా. గంగా సాగర్, ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డా?? రవి సన్మానించడం జరిగింది.ఐ ఎం ఏ అధ్యక్షులు డా. గంగా సాగర్ మాట్లాడుతూ 18 సంవత్సరల వయస్సు నిండిన యువతి, యువకులు ఎలాంటి అనుమానాలు, అపోహలు లేకుండా రక్తదానం చెయ్యవచ్చు అని, ప్రజలలో రక్తదానం పట్ల అవగాహన కల్పించడం కోసం ఐ ఎం ఏ తరుపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులను అభినందించి సన్మానించడం జరిగింది.

# వ్యవసాయ బావిలోపడి వ్యక్తి మృతి

**చురకలు,విలేఖరి, వెల్గటూర్, జూన్ 14 :** వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాతగూడూరు గ్రామానికి చెందిన గంధం నారాయణ 50, అను నతుడు గ్రామ శివారులో కౌలుకు చేసే పడిందం కుమార్ యొక్క వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి నారు మడికి,ఎండిన పత్తి చేను కు శనివారం ఉదయం కరెంటు మోటార్ తో నీరుపేట్టే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతిచేండినట్లు ఎస్ ఐ ఉమాసాగర్ తెలిపారు.మృతుని భార్య గంధం వినోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అడ్లూరిని సన్మానించిన కొమిరెడ్డి

**చురకలు విలేకరి, మెట్‌పల్లి,జూన్ 14 :** రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణకుమార్ను శనివారం కాంగ్రెస్ సీనియర్ కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్



నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి పూలమాలలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలయ్య, నాగరాజు, శివవెంకటరావు, శేఖర్ రెడ్డి, కృష్ణ మూర్తి, ఈశ్వర్రెడ్డి, భాస్కర్రెడ్డి, వెంకి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాకర్స్ అసోసియేషన్ కేసు రాజీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,జూన్ 14 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని కోర్టులో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్లో భాగంగా జగిత్యాల వాకర్స్ అసోసియేషన్ కు సంబంధించిన ఓ కేసును అడిషినల్ డిస్ట్రిక్ జడ్జి సుగాలి నారాయణ రాజీ కుదుర్చారు.లోక్ ఆదాలత్లో పిటిషనర్ అద్వకేట్ మారిశెట్టి ప్రతాప్, రెస్పాడెంట్ అడ్వకేట్ బండ భాస్కర్ రెడ్డి,కక్షిదారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# త్రాగునీటి పైపు లైన్ నిర్మాణానికి 25లక్షలు మంజూరు

**-మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి ధన్యవాదములు -**
**మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (రామగిరి) జూన్ 14 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి ప్రధాన సమస్య అయినటువంటి గ్రామ రోడ్ సమస్య గురించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మంత్రిగా ప్రమాణస్వీకరణ చేసిన అనంతరం మొట్టమొదటి సారిగా గ్రామ పంచాయతీ,వైద్య ఉపకేంద్రం భవనం ప్రారంబానికి విచ్చేసిన సందర్భంగా మాజీ సర్పంచ్ గంట పద్మ వెంకట రమణ రెడ్డి గ్రామములోని ప్రధాన సమస్యలు రోడ్, డ్రైనేజ్, త్రాగునీటి పైప్ లైన్ కోసం విన‌వించగా వెంటనే స్పందించి మొదటగా రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా ప్రస్తుతం గ్రామ ప్రజల సహకారంతో రోడ్ పనులు జరుగుచున్నవి.రోడ్ పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అక్కడే ఉండి అన్ని విధాల గ్రామ ప్రజల సహకారంతో రోడ్ పనిచేస్తున్న కాంట్రాక్ట్ పనివారికి సహకారం అందించడం జరుగుతుంది. అలాగే మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష గారు కల్వచర్ల గ్రామానికి త్రాగు నీటి పైప్ లైన్ కోసం 25లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం గ్రామ అభివృద్ధికి సహకారం అందిస్తున్న మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు అలాగే జిల్లా కలెక్టర్ కోయహర్ష గారికి,సంబంధిత అధికారులకు గ్రామ ప్రజల పక్షాన గ్రామ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి ,మాజీ సర్పంచ్ గంట పద్మ, మాజీ ఎంపీటీసీ కొట్టే సందీప్ ,మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు కొలిపాక సారయ్య,మేకల మారుతి మరియు కాంగ్రెస్ గ్రామ కమిటీ పక్షాన మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

# “దుర్గం ప్రమీల - నగేష్ దంపతులకు “దళిత సేవారత్న” అవార్డు

**-దుర్గం ప్రమీల- నగేష్ దంపతుల సేవలు గొప్పవి**
**-చేసిన సామాజిక సేవలకు రాష్ట ప్రభుత్వం గొప్ప గుర్తింపు**
**-రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ , జూన్ 14 :** పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు “దళితసేవా రత్న” అవార్డును - 2025 సంవత్సరానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతుల తెలంగాణ రాష్ట్ర ఉత్సవాల కమిటీ ఎంపిక చేసింది.ఈ మేరకు శనివారం రామ గుండం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ దుర్గం ప్రమీల నగేష్ దంపతులను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు ప్రజాసేవలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో, పేబ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ ల ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కు నిరంతరం కృషి చేస్తూ,కరోనా విపత్కర సమయంలో ఎంతోమంది నిరుపేదలకు నిత్యం నిత్యవసర సరుకులు కూరగాయలు పంపిణీ చేసినందుకు,నిరుపేదలకు విద్యా, వైద్యం,ఉపాధి మొదలైన సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు, రక్తదానం, విద్యాదానం, సేవాదానం, ఉద్యమాలు, పోరాటాలు, ఇతర సేవలతో , పౌర హక్కులు , మానవ హక్కులు అవినీతి- అక్రమాలు దోపిడీ నిర్మూలనకు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషికి, ఇటీవల తమ ఇంటినే లైబ్రరీగా మార్చి సమత లైబ్రరీని ప్రారంభించి బాలలకు జ్ఞానం పెంపొందిస్తున్నందుకు .రాష్ట్ర ప్రభుత్వం మంచి గుర్తింపు నిచ్చిందన్నారు. అవార్డు గ్రహీతలు దుర్గం ప్రమీల నగేష్ లు మాట్లాడుతూ అవార్డుతో తమపై మరింత బాధ్యత పెరిగిందని సమాజసేవకు 24ı7 తమ శక్తివంచన మేరకు కృషి చేస్తామని తెలిపారు.తాము చేసే సేవా కార్యక్రమాలకు వెన్నంటి ఉంటూ సహకరిస్తున్న సమతా సైనిక దళ్ ,సమతా ఫౌండేషన్, నేతకాని సంఘం సభ్యులకు,ఈ అవార్డు ఎంపికకు కృషి చేసిన డాక్టర్ లక్ష్మీదేవి నరసయ్యకు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడురామ్మూర్తికి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# రాజీ మార్గమే రాజమార్గం

**-లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని కేసులు పరిష్కరించుకోవాలి**
**-జిల్లాప్రధాన న్యాయమూర్తి నీరజ**




**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డిపేట జూన్ 14 :** పెండింగ్ లోని సివిల్ కేసులను లోక్ అదాలత్‌లలో పరిష్కరించుకొనుటకు రాజీ మార్గమే రాజమార్గం అని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు డి ఎల్ ఎస్ ఏ పి.నీరజ తెలిపారు.జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కం చైర్మన్,జిల్లా డీఎల్ఎస్ఏ పి.నీరజ పాల్గొని మాట్లాడుతూ రాజీమార్గమే రాజా మార్గమని అన్నారు.కోర్టులలో పెండింగ్‌లో ఉన్న అన్ని సివిల్ కేసులను ఈ లోక్అదాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచించారు.జీవితం చాలా చిన్నదని ఎలాంటి గొడవలకు తావివ్వకుండా జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని కోరారు.జాతీయ లోక్ అదా లత్ విజయానికి సహకరించడంలో పోలీసులు,న్యాయవాదులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, మీడియా పనితీరును ఆమె ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి బి.పుష్పలత,అదనపు ఎస్.పి. డి.చంద్రయ్య, డిఎల్ఎస్ఎ కార్యదర్శి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి పి.లక్ష్మణాచారి, మేజిస్ట్రేట్లు ఎ.ప్రవీణ్,కె.సృజన,జి.మేఘన,సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జె.శ్రీనివాస్‌రావు,లోక్ అదాలత్ సభ్యులు సిహెచ్.భాస్కర్, ఎ.వేణు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.శ్రీనివాస్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్‌తో పాటు పలువురు న్యాయ వాదులు, పోలీసులు,కక్షిదారులు పాల్గొన్నారు.




## రక్తదాన శిబిరంలో పలువురి రక్తదానం




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 14 :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణఅంబేద్కర్ నగర్ ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం రక్తదాన శిబిరం నిర్వహించారు.రక్తదాన శిబిరం లో పాల్గొన్న డి ఎం అండ్ హెచ్ ఓ రజిత మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో తో సమానమని, మనం ఇచ్చే రక్తం వేరొకరి నిండు ప్రాణాలను కాపాడు తుందని అన్నారు.తాముఇచ్చే రక్తదానం ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడుతుందన్నాసంకల్పంతో రక్తదానం చేస్తున్న రక్తదాతల స్ఫూర్తి ఎంతో గొప్పదని తెలిపారు.రక్తదానంతో ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని ,గుండె సంబంధిత వ్యాధులు,గొంతు,పెద్ద పేగు క్యాన్సర్లు, సమస్యలు వచ్చే అవకాశం తగ్గుతుందని అన్నారు.రక్తదానం చేసేవారు తమ ఆరోగ్య స్థితిని తెలుసుకునే అవకాశం కూడా లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనిత, డాక్టర్ అభినయ్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**-వాసవి,వనిత క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు**



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 14 :** వీణవంక మండల కేంద్రంలోనీ శివాలయం వద్ద వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వాసవి వనిత క్వీన్స్ క్లబ్ వీణవంక వారి ఆధ్వర్యంలో డాన్ టు డెస్క్‌లో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ..వాసవి డయాగ్నోస్టిక్స్ వారి సహకారంతో ఉచిత మధుమేహ నిర్ధారణ క్యాంపు నిర్వహించారు.మన దేశ జవానుగా పని చేసి రిటైర్మెంట్ అయినా వోరెం వెంకటయ్య,మల్లారెడ్డినీ శాలువాతో సన్మానించారు.పలువురికి గొడుగులు అందజేశారు.సరస్వతి పథకం కింద 100 లాంగ్ నోట్ బుక్స్‌ని నిరుపేద విద్యార్థులకి అందజేశారు.వెంకటరమణ ఎలక్ట్రికల్స్ వారి ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణవేణి,క్లబ్ సభ్యులు రామిడి శ్రీనివాస్, హరిబాబు, స్వాతి, రవి అల్లెంకి రమేష్, వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్‌కు ఘనస్వాగతం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 14 :** సిద్దిపేట జిల్లా రంగంపల్లి అమరవీరుల స్తూపం వద్ద గౌరవ శ్రీ కార్మిక , మైనింగ్ శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారిని జాతీయ మాలా మహానాడు పక్షాన ఘన స్వాగతం పలకడం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య తో పాటు స్వాగతం పలికిన వారిలో పలువురు నాయకులు. మాల మహానాడు సమృతిక శాఖ చార్మిన్ ఎలుక దేవయ్య,కరికె భీమసేన మాలమహానాడు రాష్ట్ర నాయకుడు.డి బిఎఫ్ నాయకుడు శంకర్ జిల్లా నాయకులు అల్లిబిల్లి నరసింహారావు.గుడిమళ్ల సత్తయ్య. అరుట్ల బాలయ్య.వెంకటేశ్వర్లు.తుమ్మ శ్రీనివాస్ మరియు మాల మహానాడు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని గణ స్వాగతం పలకడం జరిగింది.

# హైదరాబాద్ తరహా హైడ్రా చర్యలు మానకొండూర్‌లో షురూ

**-"ఎమ్మెల్యే ఆన్ వీల్స్" తో అక్రమాలపై సత్వర స్పందన**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 14 :** మానకొండూర్ నియోజకవర్గంలో భూకబ్జాలకు పాల్పడే వారి పాలిట మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సింహస్వప్నంగా మారుతున్నారు. హైదరాబాద్ నగరంలో చేపడుతున్న హైడ్రా చర్యలను మానకొండూర్‌లో అమలు చేయడం ప్రారంభమైంది."ఎమ్మెల్యే ఆన్ వీల్స్" కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి పొందిన ఫిర్యాదులను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,తాజాగా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలో జరిగిన అక్రమ భూకబ్జాలపై దృష్టి సారించారు.

**అక్రమణ రోడ్డును పునరుద్ధరించిన అధికారులు**

కొత్తపల్లిలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో భాగంగా ప్లాట్ల మధ్య రోడ్డు కోసం ప్రభుత్వ భూమిని మరియు రోడ్డును ఆక్రమించిన ఘటనపై గ్రామస్థులు"ఎమ్మెల్యే ఆన్ వీల్స్" ద్వారా ఫిర్యాదు చేశారు.ఈ విషయాన్ని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో, అధికారులు సర్వే చేపట్టి తగిన చర్యలు ప్రారంభించారు.కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నోటీసులు జారీచేసి, అభ్యంతరాల కోసం గడువు నిర్దేశించిన అధికారులు, ఎటువంటి అభ్యంతరాలు లేకపోవడంతో రెవిన్యూ సిబ్బంది, ఎంపీడీవో, ఎంపీవో, సీఐ, ఎస్ఐ సమక్షంలో అక్రమంగా వేసిన రోడ్డును తొలగిస్తూ . ఊరి ప్రయోజనాల కోణంలో పాత నక్సా త్రోవను తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

**అధికారుల ముందు తోకముడిచిన దోపిడీదారులు**

కార్యాచరణ సమయంలో ఆక్రమణకు పాల్పడిన తాజా మాజీ ప్రజా ప్రతినిధి స్వల్పంగా హంగామా చేయగా, అధికారులు చట్టపరమైన చర్యలు తప్పవని గట్టి హెచ్చరికలు జారీ చేయడంతో వెంటనే వెనక్కు తగ్గారు. ఈ చర్యలపై గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

**అక్రమార్కులకు హైడ్రా తప్పకుండా వర్తిస్తుంది : ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

"రియల్ ఎస్టేట్ పేరుతో రాజకీయ ముసుగులో భూకబ్జాలు చేసే వారిని ఉపేక్షించబోము" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు."ప్లాట్ల పేరుతో ప్రభుత్వ భూములను,పేదల స్థలాలను ఆక్రమించే వారిపై హైదరాబాద్ తరహా హైడ్రా చర్యలు తీసుకుంటాం" అని ఆయన హెచ్చరించారు."ఇది ప్రారంభం మాత్రమే, మానకొండూర్ నియోజకవర్గ పరిధిలో ఎక్కడైనా ఇలాంటి అక్రమాలు ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకు రావాలి.ఊరి అభివృద్ధిని దెబ్బతీసే చర్యలను ఎవరు చేసినా ఉపేక్షించము. ఇప్పటికే స్వాధీనం చేసుకున్న రోడ్డుపై త్వరలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి, భవిష్యత్తులో ఎవ్వరూ ఇలాంటి దుస్సాహసానికి పాల్పడకుండా చర్యలు తీసుకుంటాం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# విద్యను వ్యాపారంగా మార్చిన శ్రీ చైతన్య పాఠశాలలు

**-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**




**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 14 :** తిమ్మాపూర్ మండలంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల వారు నిబంధన విరుద్ధంగా పాఠశాల పేరుతో పుస్తకాలు అమ్ముతూ విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని శ్రీ చైతన్య పాఠశాలలో విజ్ఞాన కేంద్రాలుగా కాకుండా వ్యాపార కేంద్రాలుగా మారాయని శ్రీ చైతన్య పాఠశాలలు నిబంధనలు పాటించకపోతే ఆ పాఠశాలలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భౌతిక దాడులు చేస్తామని ఒక్క రూపాయి ఎక్కువ ఫీజులు వసూలు చేసిన ఊరుకునేది లేదని రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి హెచ్చరించారు.ఈరోజు ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో తిమ్మాపూర్ మండల కేంద్రంలో శ్రీ చైతన్య పాఠశాల వారు పాఠశాల పేరుతో అధిక ధరలకు పుస్తకాలు అమ్మడాన్ని నిరసిస్తూ ఆ పాఠశాల పుస్తక స్టోర్స్ సెంటర్ ముందు ధర్నా చేసి పుస్తక స్టోర్ నీ సీజ్ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలలు విద్యాశాఖ నిబంధనలు పాటించడం లేదని ఇష్టారాజ్యంగా వ్యావహరిస్తున్నారని శ్రీ చైతన్య పాఠశాల వారు పుస్తకాలను అధిక ధరలకు అమ్ముతూ తల్లిదండ్రుల వద్ద నుండి వేలాది రూపాయల వసూలు చేస్తున్నారని తమ పాఠశాల స్టోర్ లోని పుస్తకాలు కొనాలని విద్యార్థులు తల్లిదండ్రులకు బెదిరిస్తున్నారని శ్రీ చైతన్య పాఠశాల వారు తోక పేరు అయిన టెక్నో పేరుతో ప్రచారం చేస్తూ ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయకుండా అక్షరాలతో లక్షల వ్యాపారం చేస్తున్నారని విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్య పాఠశాలలకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని శ్రీ చైతన్య పాఠశాల వారు నిబంధన విరుద్ధంగా ఒక్క రూపాయి ఎక్కువ వసూలు చేసిన ఊరుకునేది లేదని ఆ పాఠశాలపై భౌతిక దాడుల్లోకి దిగుతామని మణికంఠ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి మామిడిపల్లి హేమంత్ జిల్లా కార్యవర్గ సభ్యుడు నూనావత్ శ్రీనివాస్, జిల్లా నాయకులు సందీప్ రెడ్డి, జ్ఞానేశ్వర్, మచ్చ పవన్,వినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**-టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ద్యావర సంజీవ రాజు**

**-ఈనెల 18న టీడబ్ల్యూజెఎఫ్ జగిత్యాల జిల్లా మహాసభలు**

**-వర్కింగ్ జర్నలిస్ట్‌లకు ఫెడరేషన్ గుర్తింపు కార్డులను అందజేసిన జిల్లా సమన్వయ కమిటీ**

**చురకలు విలేఖరి,జగిత్యాల టౌన్, జూన్ 14 :** ఈనెల 18న నిర్వహించు కోబోయే టీడబ్ల్యూజెఎఫ్ జగిత్యాల జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ద్యావర సంజీవ రాజు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలో జర్నలిస్ట్ ఫెడరేషన్ నిర్మాణంలో భాగంగా సభ్యత్వం,ఎన్నికలు, మహాసభల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ శనివారం సమావేశం అయ్యిందని కమిటీ నాయకులు ఈనెల 18వ తేది బుధవారం జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగతుందని,అదేరోజు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని కమిటీ తీర్మానం చేసినట్లు సంజీవ రాజు వెల్లడించారు. కావున జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ లు ఫెడరేషన్ సభ్యత్వం తీసుకొని మహాభలకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఫెడరేషన్ జిల్లా సమన్వయ కమిటీ నాయకులు యూనియన్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈకార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు ఎన్నం కిషన్ రెడ్డి,ఆముద లింగారెడ్డి, రేణికుంట శ్రీనివాస్,రాగం రమేష్ తోపాటు ఫెడరేషన్ నాయకులు మేన్నేని రవీందర్ రావు, అనంతుల కాంతారావు, రాజమౌళి సభ్యులు మాణిక్యం గంగాధర్, వెంకటేష్, పిప్పరి శ్రీనివాస్, శ్రీగద్దెల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో 1846 కేసుల పరిష్కారం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 14 :** లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారంలో కృషి చేసిన పోలీస్ అధికారులను,సిబ్బందిని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు. 1.జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లో నమోదు అయిన అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న IPC కేసులు 420. 2.సైబర్ క్రైం కేసులు 64. 3.డ్రంక్ అండ్ డ్రైవ్, యంవి యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు 1177. 4.ఈ పెట్టి కేసులు 185.రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి జూన్ 14 శనివారం రోజున నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి లోక్ అదాలత్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో 1846 కేసులు పరిష్కరించడం జరిగిందని, కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని,కోర్టు కనిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్ గారు అభినందించారు.పోలీస్ అధికారులను,కోర్టు కానిస్టేబుల్లను ప్రతి రోజు మానిటరింగ్ చేస్తూ కేసుల పరిష్కరంలో కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య గారిని, కోర్ట్ మానిటరింగ్ ఎస్.ఐ లు శ్రవణ్ యాదవ్, రవీంద్రనాయుడు లను ప్రత్యేకంగా అభినందించారు.

# వార్డు అభివృద్ధి కోసం ఎమ్మెల్యేగా వినతి



**చురకలు ప్రతినిధి జగిత్యాల జూన్ 14 :** జగిత్యాల పట్టణంలోని 12వ వార్డు ఉప్పరపేట నాయకులు వార్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు శనివారం నాడు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. జగిత్యాల పట్టణంలోని 12వ వార్డు ఉప్పరిపెట్‌లో సీసీ రోడ్డు, విద్యుత్ స్తంభాలు, డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అంద చేయగా, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల కేటాయింపుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిన్నేని ప్రవీణ్ రావు, అక్రముద్దీన్, రాజేందర్ రంజిత్ ఉన్నారు.

# ద్విచక్రవాహనాల దొంగ అరెస్టు

**-వివరాలు వెల్లడించిన టౌన్ ఇన్స్పెక్టర్ పెరుక కరుణాకర్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 14 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్న నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పెరుక కరుణాకర్ తెలిపారు. శనివారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని కొత్త బస్టాండ్లో ఓ బైక్, మంచినీళ్లబావి వద్ద గల మడేలేశ్వరస్వామి ఆలయంలో వెండి ఆభరాణలు దొంగలించి అదే రోజు రాయల్ ఫంక్షన్ వద్ద మరో మోటర్ సైకిల్ను జగిత్యాల రూరల్ మండలంలోని తాటిపల్లి గ్రామానికి వడ్లూరి నాగరాజు దొంగలించాడనితెలిపారు.శనివారం పట్టణంలోని చిన్న కెనాల్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో అనుమానస్పదంగా నాగరాజు దొంగలించిన మోటర్ సైకిల్ వస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టి కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. నిందితున్ని వద్ద నుండి మూడు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

# జనంసాక్షి ఎడిటర్ రహమాన్‌పై పెట్టిన కేసు ఎత్తివేయాలి

-జగిత్యాలలో జర్నలిస్టుల నిరసన



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 14 :** జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల జిల్లా తహసిల్ చౌరస్తా వద్ద శనివారం జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ప్రెస్ క్లబ్ నుండి తహసిల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి చీటి శ్రీనివాసరావు, మోరపల్లి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా గ్రామ రైతులు నిరసన వ్యక్తం చేశారని, దీంతో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘటనతో ఏటువంటి సంబంధంలేని జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా కేసులు పెట్టారన్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతులు చేసిన పోరాటాన్ని జనంసాక్షి పత్రికలో కథనాలు ప్రచురిస్తే ఫ్యాక్టరీ యాజమాన్యం తప్పుడు ఫిర్యాదు ఇచ్చి, అక్రమంగా ఎడిటర్ పై కేసులు పెట్టారన్నారు. ప్రశ్నించే గొంతును నొక్కటం ఏమిటని మీడియా సభ్యులు మండిపడ్డారు. తక్షణమే జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై పెట్టిన కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, పాత్రికేయులు సంపూర్ణ చారి, రాజేందర్ రెడ్డి, అంజన్న, సులేమాన్, శ్రీధర్ రావు, నరేష్, శ్రీనివాస్, ఇక్రమ్, పాత్రికేయులు పాల్గొన్నారు.

## టిపిసిసి చీఫ్‌ను కలిసిన ముఖేష్ ఖన్నా



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 14 :** తెలంగాణ పిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను శనివారం హైద్రాబాద్లో టిపిసిసి సేవాదళ్ సెక్రటరీ భోగోజి ముఖేష్ ఖన్నా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జూన్ 22న బీహార్లో జరిగే సేవాదళ్ శిక్షణ కార్యక్రమానికి హాజరు కానున్న ముఖేష్ ఖన్నాను అభినందించి సేవాదళ్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గం



**చురకలు విలేకరి,ధర్మపురి, జూన్ 14 :** ధర్మపురి ఆధ్వర్యంలో శనివారం ధర్మపురి కోర్టులో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జూనియర్ సివిల్ జడ్జ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి యోగి జానకి మాట్లాడుతూ ఎవరికైనా ఏదైనా సమస్య కలిగినప్పుడు కోపద్వేషాలకి పోకుండా కూర్చొని మాట్లాడుకోవాలని కేసుల వలన మంచి భవిష్యత్తు కోలిపోతారని,కావున ఎవరు కూడా గొడవలకి పోకుండా ఉండాలని, కేసులు ఉన్న ఇరు పార్టీలు రాజీ కావాడం వలన ఇరువురు గెలిచిన వారు అవుతారని, రాజీ మార్గమే రాజ మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అలుక వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు బందెల రమేష్, ట్రెజరరీ జాజాల రమేష్, జాయింట్ సెక్రెటరీ గూడ జితేందర్ రెడ్డి, ఏ జి పి ఇమ్మడి శ్రీనివాస్, సినియర్ న్యాయవాదులు గడ్డం సత్యనారాయణ రెడ్డి, రౌతు రాజేష్, రామడుగు రాజేష్ , కస్తూరి శరత్ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా లోక్ అదాలత్‌లో ఏకమైన జంట



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 14 :** కోరుట్ల కోర్టు ఆవరణంలో శనివారం జూనియర్ సివిల్ జడ్జి కసుల పావని ఆధ్వర్యంలో మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడిపల్లి హరిణి- దంపతుల మధ్య రాజీ కుదుర్చడం ద్వారా వారు తిరిగి ఏకమయ్యారని బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, ట్రెజరర్ చింతకింది ప్రేమ్, జాయింట్ కార్యదర్శి చిలివేరి రాజ శేఖర్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు కడకుంట్ల సదాశివ రాజు, గోనే సదానంద్ నేత తో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## పూర్వ విద్యార్థికి సన్మానం



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 14 :** జేఈఈ అడ్వాన్స్ ఐఐటీ దార్వడ్ లో సీటు సాధించిన పూర్వ విద్యార్థికి ఆత్మీయ సత్కారం చేశారు. శనివారం మల్లాపూర్ మండలంలోని కొత్త దామరాజ్ పల్లి గ్రామంలోని కేరళ హైస్కూల్ లో చదివిన పూర్వ విద్యార్థి గంగాశెట్టి శ్రీకర్ ఇటీవల వెలువడిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ప్రతిభ సాధించి ఐఐటీలో సీటు సాధించడంతో ప్రిన్సిపాల్ అనిల్ సింగ్ శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందించారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 14 :** మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలో ఇటీవల ట్రాక్టర్ బోల్తా పడి చెదలు ప్రవీణ్ మృతి చెందగా బాధిత కుటుంబీకులు బండి గంగ నరసయ్యను అలాగే బోయిని రాజమల్లు క్యాన్సర్ వ్యాధితో మరణించగా ఆమె కుమారుడు బోయిని గణేష్ ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయా కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, దేశెట్టి భూమేష్, దేశెట్టి కిరణ్, సూది దేవేందర్. దేశెట్టి రాజశేఖర్, ఎద్దుల పురం రాజేందర్, అడప గంగాధర్, జింజూరు శేషు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 14 :** మల్లాపూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన 718 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు రావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం మొత్తంలో సుమారు 5000 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మెన్ మానాలా మోహన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లల జలపతి రెడ్డి, ఏఎంసి చైర్ పర్సన్ అంతడవుల పుష్పలత, నర్సయ్య, నాయకులు పుండ్ర శ్రీనివాస్ రెడ్డి నల్ల బాపురెడ్డి, సుతిపెల్లి రాజాం, నల్ల రాజన్న, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కోటగిరి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## కటుకం గణేష్‌కు సన్మానం



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 14 :** మెట్పల్లి అమ్మ చారిటేబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాత సంధానకర్త, సామాజిక కార్యకర్త కటుకం గణేష్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఐఎంఏ అధ్యక్షుడు గంగాసాగర్, ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు పుల్ల శ్రీనివాస్ గౌడ్, డా.రవీందర్, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌లో విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు





**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 14 :** వైద్య విద్య ప్రవేశాలకు నిర్వహించిన నీట్ ఫలితాలు సోమవారం విడుదల కాగా రాయి కల్ పట్టణానికి చెందిన ఇద్దరు విద్యార్థులు నీట్ ఫలితాలు ఉత్తమ ర్యాంకులు సాధించారు. రాయికల్ పట్టణానికి చెందిన దాసరి రామస్వామి కల్పన ఉపాధ్యాయ దంపతుల కూతురు దాసరి శ్రీతన్మయ ఆల్ ఇండియా లో 582 మార్కులతో 3257 ర్యాంకు, ఎలిగేటి రాజ్ కిషోర్ లావణ్య ఉపాధ్యాయ దంపతుల కూతురు ఏలిగేటి మధుమిత 506 మార్కులతో ఆల్ ఇండియా 45088 ర్యాంకుతో వైద్య విద్య ఎంబిబిఎస్ సీట్లు సాధించారు.వైద్య విద్యలు సీట్లు సాధించిన విద్యార్థులను పి ఆర్టీయు జిల్లా అధ్యక్షులు ఆనందరావు, కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘం నాయకులు పొన్నం రమేష్, రాపర్తి నర్సయ్య,గాజెంగి రాజేశం, సతీష్ ,రాయికల్ మండల ప్రజలు, నాయకులు, విద్యావేత్తలు అభినందించారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 14 :** మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ మినీ గురుకుల బాలికల పాఠశాలలో బోధనేతర సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేసేందుకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వయ అధికారి డిఎస్ వెంకన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులై ఆసక్తిగల గిరిజన మహిళా అభ్యర్థులు మల్లాపూర్ గిరిజన మిని గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్హత పత్రాలతో జూన్ 20లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ప్రియంక తెలిపారు. వంట మనిషి (1) కిచెన్ హెల్పర్ (1)ఆయా (1) వాచ్ మెన్(1) పోస్ట్ లను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ప్రియాంక ఫోన్ నం. 97059 16567 కి సంప్రదించాలని సూచించారు.

# రైతులకు అందుబాటులో యూరియా

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 14 :** వానకాల పంటల కోసం రైతులకు సరిపడా యూరియా మండల గ్రామాల్లో అందుబాటులో ఉందని రైతులు దీనిని సద్వినియోగం చేసుకొని వారికి ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని మండల వ్యవసాయాధికారి దీపిక పేర్కొన్నారు. ఈ మేరకు వెల్లుల గోదాంలో యూరియాకు సంబంధించిన రికార్డ్ ను పరిశీలించినా అనంతరం అధికారి దీపిక మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సమాఖ్య (ఎల్ ఎస్సిఎస్) వెల్లుల బ్రాంచ్ పరిధిలో



3169ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా అందులో మూడు గ్రామాల రైతులు 2340ఎకరాల వరి,850 ఎకరాల మక్క,200 ఎకరాల పసుపు పంటలను సాగు చేస్తున్నారనీ దీనికి సంబంధించి వానకాలం 2025-26 సీజన్‌లో 427.815 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముండగా ప్రస్తుతం సమాఖ్య గోధాంలో 12.825 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉందని అధికారి దీపిక తెలిపారు. గత పదిరోజుల్లోనే 17.1 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించడం జరిగిందని ప్రస్తుతం వెల్లుల సొసైటీలో ఇంకా 20మెట్రిక్ టన్నులు, మండల పరిధిలో 120 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు అందుబాటులో ఉందని యూరియా కొరత ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

# రాజీమార్గమే రాజమార్గం

**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 14 :** కక్షిదారులు పరస్పరం రాజీ పడటం ద్వారానే సత్వర న్యాయం జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. కేసుల విచారణలో జాప్యాన్ని నివారించడానికి ఇరు పార్టీలు రాజీ పడటం ఉత్తమం అని అన్నారు. ప్రస్తుత లోక్ అదాలత్ లో భారీ సంఖ్యలో



కేసులు పరిష్కారం కావడంలో కృషి చేసిన న్యాయవాదులకు మరియు పోలీసులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదస్సులో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజ శేఖర్, సంయుక్త కార్యదర్శి గజెల్లి రాందాస్, ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, లైబ్రరీ సెక్రటరీ పులి నర్సయ్య, డివిజనల్ పోలీస్ అధికారి ఎ. రాములు, సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ లోక్ అదాలాత్ సభ్యులు వద్దేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్, కాజీపేట స్రవంతి, సంకోజీ తనూజ, బార్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

# వృద్ధుల పట్ల అధికమవుతున్న అనాదరణ

**-జూన్ 15... వృద్ధుల దుర్వినియోగ అవగాహన దినోత్సవం**

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

బాల్య, కౌమార్య, యవ్వన, వృద్ధాప్యాలు జీవితంలో ఏ ప్రాణికయినా తప్పని సరిగా సంభవించే జీవన రేఖలు. 'ఎండుటాకును చూసి పచ్చటాకు నవ్వింది' అని తెలుగులో ఒక సామెత. పండిపోయి చెట్టు నుంచి రాలే ఎండుటాకును చూసి చెట్టు రెమ్మలకు వేలాడే పచ్చటాకు నవ్విందట. అది గమనించిన ఎండుటాకు పచ్చటాకును చూసి, రేపు నీకు కూడా నా గతే కదే.. అని పకపకమంటూ రాలి పోయిందట. మనిషి జీవిత చక్రంలో వచ్చే మార్పులు బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం. అయితే మనిషిగా పుట్టిన ప్రతివ్యక్తీ తుదిశ్వాస ఉన్నంత వరకు, ప్రతి దశలోనూ ఎంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటాడు. వృద్ధాప్యము లేదా ముసలితనము మానవ జన్మలో చివరి దశ. దీనిని నిర్వచించడానికి వయోపరిమితి లేనప్పటికి, మనిషి శరీరము రోగనిరోధక శక్తిని క్రమక్రమంగా కోల్పోయి చివరకు మరణించే స్థితికి చేరే దశను వృద్ధాప్యంగా చెప్పవచ్చు. నేడు పిల్లలుగా, యువజనులుగా, నడి వయస్కులుగా పాత్రలు పోషిస్తున్న అందరూ జీవితం కొనసాగితే వృద్ధుల బృందంలోకి అడుగు పెట్టే పరిస్థితి రాక తప్పదు. యవ్వన దశలో వారు సమాజానికి అవసరమైన సమస్త ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొని రేపటి తరాల ఉజ్వల భవిష్యత్తుకు తమ వంతు కృషి చేసి ఉంటారు. పనులు మాని, లక్ష్యాలు పూర్తి చేసుకుని ఉత్పత్తికి దూరమై విశ్రాంతి తీసుకుంటూ జీవన చరమ దశను ముగిద్దామని దీర్ఘ సెలవులో ఉంటున్న జాతి నిర్మాతలే వృద్ధులు. తన కుమారులకు, కుమార్తెలకు, మనుమళ్ళకు, ముని మనుమలకు సలహాలు ఇచ్చే వయస్సు కూడా ఇదే. ఐక్య రాజ్య సమితి అంచనా ప్రకారం ప్రపంచంలో ప్రతి 10 మందిలో ఒకరు ఇప్పుడు 60 ఏళ్ల వయసును కలిగి ఉన్నారు. 2050 నాటికి ప్రపంచం లోని ప్రతి అయిదు మందిలో ఒకరు 60 ఏళ్లు ఆ పైబడి వయసు కలిగి ఉంటారట. 2150వ సంవత్సరానికి ప్రపంచంలో ప్రతి ముగ్గురు వ్యక్తుల్లో ఒకరు ముదుసలిగా ఉంటారట. సీనియర్ సిటిజన్లుగా పేరు పడిన ఈ వయోవృద్ధుల అవసరాలు తీర్చే కృషిలో వ్యక్తులూ, సమాజమూ పునరంకితం అయేందుకు గాను ప్రపంచం వ్యాప్తంగా కృషి జరుగుతున్నది. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కూడా వృద్ధుల సంక్షేమానికి కొన్ని జాతీయ ప్రణాళికను, కొన్ని మార్గదర్శకాలను ప్రకటించింది. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గత 2007లో వృద్ధుల కోసం పోషణ, సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే, ఈ చట్టాలు అమలుకు పూర్తిగా అమలుకు నోచుకోవడం లేదన్నది తెలిసిన సత్యమే. వృద్ధుల సమస్యల పరిష్కారానికి సమాజంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి. వేధింపులు, ఆరోగ్య సమస్యల నుంచి వృద్ధులను దూరంగా ఉంచేలా కుటుంబ సభ్యులంతా చొరవ చూపాలి. జీవితంలో వృద్ధాప్యం అనేది చివరి దశ కావడంతో- వారిలో శారీరక మార్పులను ఆపడం ఎవరితరం కాదు. వృద్ధాప్యం అన్నది శరీరానికే కానీ మనసుకు కాదని ప్రతివారూ తెలుసు కోవాలి. ప్రస్తుతం అరవయ్యేళ్ల వయసు దాటిన వారు దేశంలో 15 కోట్ల మేరకు ఉంటారని అంచనా. వీరిలో సుమారు కోటిన్నర మందికి పైగా ఒంటరి జీవితం సాగిస్తున్నారు. ఆధునిక వైద్య సదుపాయాలు, ఔషధాలు అందుబాటులోకి రావడంతో ఆయుర్ధాయం పెరుగుతోంది. ప్రపంచంలో ఎక్కువ మంది వృద్ధులు ఉన్న దేశంగా చైనా మొదటి స్థానంలో ఉంది. ఇక్కడ 60 ఏళ్లకు పైబడినవారు 16.7 కోట్ల మంది, 80 ఏళ్లకు పైబడిన వారు పది లక్షల మంది ఉన్నారు. 80 ఏళ్లకు పైబడిన వారి 'సూపర్ సీనియర్ సిటిజన్స్' అంటారు. జపాన్‌లో నూటికి 30 శాతం మంది 60 ఏళ్లు పైబడిన వారు ఉన్నారు. 2050 నాటికి 64 దేశాలు 30 శాతం వృద్ధులతో నిండి పోతాయట! అంటే వృద్ధుల జనాభా 120 కోట్లకు చేరుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 80 శాతం వృద్ధులుంటారని ఐక్యరాజ్య సమితి చెబుతోంది. 2050 నాటికి మన దేశంలో వృద్ధుల జనాభా 30 కోట్లపైనే ఉండే అవకాశముంది. మన దేశంలో ప్రతి ఐదుగురు వృద్ధుల్లో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారు. ముగ్గురిలో ఒకరు వేధింపులకు గురి అవుతున్నారు. 'హెల్పేజ్ ఇండియా' అధ్యయనం నిగ్గుతేల్చిన విషయమిది. వృద్ధుల సంరక్షణ వారి పిల్లల కనీస బాధ్యత. వయసుడిగిన దశలో తమ వారసుల నుంచి వారు కోరుకునేది ప్రేమ పూర్వక పలకరింపు, ఆదరణ, అభిమానాలే తప్ప- ఆడంబరాలు, విలాసాలు కాదు. వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలే కాదు, ఆర్థిక, సామాజిక సమస్యలు వారిని చుట్టు ముడుతాయి. 60 ఏళ్లు పైబడిన అనుభవజ్ఞుల శక్తిని, అనుభవ సారాన్ని ఉపయోగం చేసుకుంటే తప్పకుండా ఏ దేశమైనా పురోగమిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. పేద, మధ్యతరగతి కుటుంబాల వారే కాదు, సంపన్న కుటుంబాలలోనూ వృద్ధులైన తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో చేర్పించి తమ పని పూర్తయిందను కుంటున్నారు.

# విద్యుత్‌ఘాతంతో ఏఎల్ఎం మృతి

**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 14 :** మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామంలో విద్యుత్ అసిస్టెంట్ లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న దుంపేట రాజేశం విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం దుంపేట రాజేశం కోరుట్ల మండలంలోని మోహన్ రావుపేట గ్రామానికి చెందిన వ్యక్తి కొన్ని రోజుల నుంచి వాల్గొండ గ్రామంలో ఏఎల్ఎంగా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం తన విధుల్లో భాగంగా తోటలోకి వెళ్లే విద్యుత్ సరఫరని నిలిపి వేసి స్తంభంపై విద్యుత్ మరమ్మతులు చేస్తున్న క్రమంలో గ్రామానికి చెందిన ఎవరో వ్యక్తి విద్యుత్ సరఫరని తనకు



తెలియకుండా వేయడంతో విద్యుత్ షాక్ కి గురై అక్కడికక్కడే మృతి చెందారు. కాగా మృతుడికి భార్య, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు పోలీసులు తెలియజేయాల్సి ఉంది.

# రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా రాజేందర్



**చురకలు విలేకరి, వెల్గటూర్, జూన్ 14 :**

టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా కుశనపెల్లి రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ 4వ మహాసభలో రాష్ట్ర కార్యవర్గం ఆయనను రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జర్నలిస్టుల సమస్యల సాధన కోసం నిరంతరం ఉద్యమించాలని సూచించారు. జర్నలిస్టులకు నిరంతరం అందుబాటులో ఉంటూ జర్నలిస్టుల సమస్యల సాధన కోసం నిరంతరం పోరాడుతానని ఈ సందర్భంగా కుశనపెల్లి రాజేందర్ పేర్కొన్నారు.

# టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**చురకలుప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి జిల్లా)జూన్ 14 :** టీయూడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ పెద్దపెల్లి జిల్లా కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా యూనియన్ ఎన్నికలలో గోదావరిఖని మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాల్లోజుల వంశీ జిల్లా అధ్యక్షుడిగా అశోక్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ నుండి జిల్లా సంయుక్త కార్యదర్శిగా జబ్బర్ ఖాన్, ఈసీ మెంబర్లుగా గాదే బాలు, మల్యాల రమేష్ గౌడ్, రామగిరి (సెంటినరీ కాలనీ) ప్రెస్ క్లబ్ నుండి జిల్లా ఉపాధ్యక్షుడిగా పొన్నం శ్రీనివాస్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా జ్యోతుల ప్రవీణ్, ఈసీ మెంబర్ గా చింతం కిరణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పివి రావు, బంద సాయి శంకర్, బుర్ర తిరుపతి గౌడ్, చిందం రమేష్, కాపర్తి వెంకటేష్, చిలుక సురేష్, పోలు మధుకర్, సూత్రం శ్రీధర్, పొన్నం నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఎన్నికల ప్రక్రియ లు సభ్యుడు నగునూరి శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఎన్నికల అధికారులుగా ఎలగందుల రవీందర్ గాండ్ల శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్ర సంపత్ గౌడ్, అంకరి కుమార్, కొమురోజు చంద్రమోహన్, టి కే శ్రీనివాస్, సురభి శ్రీధర్, గడ్డం అంజు, తదితరులు పాల్గొన్నారు.